



ఎస్పీ తో భేటీ అయిన కందుల రామిరెడ్డి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 01 ఆదివారం సంపుటి : 28 సంచిక : 282

# ఎరిక్షన్ బాబు కు ఎదురు గాలి...!

- పార్టీ కి ద్రోహం చేస్తున్నారని ఆరోపణలు
- దోర్నాల నుండి 60 వాహనాలలో టిడిపి కేంద్ర కార్యాలయానికి తరలి వెళ్ళిన నాయకులు, కార్యకర్తలు
- మొన్న యర్రగొండపాలెం,నేడు దోర్నాల లో అసమ్మతి సెగలు
- తెలుగు దేశంతో జత కట్టిన జనసేన నాయకులు కార్యకర్తలు





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 30): తెలుగుదేశం పార్టిలో రగులుతున్న వర్గ పోరు తారా స్దాయి కి చేరుకుంది.పార్టి ఆవిర్భావం నుండి తెలుగుదేశం జెండే ప్రాణంగా భావించిన తెలుగు తమ్ముళ్ళు నియోజక వర్గ ఇన్చార్జి ధమన నీతికి వ్యతిరేకంగా కదం తొక్కారు. గతవారంలో యర్రగోండపాలెం మండలం నుండి దాదాపు 50 వాహనాలలో టిడిపి కేంద్ర కార్యలయానికి వెళ్ళి గూడూరి ఎరిక్షన్ బాబు సాగిస్తున్న అవినీతి కార్యకలపాలపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం.అదేవిధంగా శనివారం పెద్దదోర్నాల మండలం నుండి కూడా ఎరిక్షన్ బాబు పోకడ నచ్చక ,ఆయనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టియే ప్రాణంగా భావించే వివిధ కులాలలకు చెందిన వారు సైరన్ ఊది యర్రగోండపాలెం నియోజక వర్గాన్ని కాపాడండి,తెలుగుదేశాన్ని రక్షించండి అనే కొత్త నినాధంతో అధిష్టాణాన్ని

2 లో

## ఏం సాధించారని మీకు శాలువా కప్పాలి జగన్ సార్..!





(అగ్ని ప్రతినిధి, అమరావతి) వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏం చేశారని మీకు శాలువా

2 లో

## దేశంలో అత్యధిక ఫించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ



- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు) దేశంలో అత్యధిక ఫించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండేపి మండలంలోని నెన్నూరు పాడులో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా,ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్ అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్క సంతకంతో పింఛను రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు నెలలు తీసుకోకపోయినా తర్వాత నెలలో 3 నెలల ఫించన్ ఒకేసారి తీసుకునేలా వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 86 వేల 34 మందికి 122 కోట్ల 22 లక్షల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండేపి మండలంలో 6,268 మందికి 2 కోట్ల లక్షల 80 వేల రూపాయలు,

2 లో

## ఎస్పీ తో భేటీ అయిన కందుల రామిరెడ్డి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,ఒంగోలు(నవంబర్ 30) : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోదరుడు, పెద్దారవీడు మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి, శనివారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురు కొద్దిసేపు నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యల పై చర్చించారు. కందుల రామిరెడ్డి వెంట మార్కాపురం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చలువాది వేంకటేశ్వర్లు కూడా ఉన్నారు.

## ఎరిక్షన్ బాబు కు ఎదురు గాలి...!

**మొదటి పేజి తరువాయి**

విన్నవించుకునేందుకు తండోపతండాలుగా తరలి వెళ్ళారు. గత ఐదేళ్ళుగా వైసిపి అరాచకాలకు ,ఆ పార్టీ అణచివేతలకు టిడిపి జెండా పట్టేందుకు భయపడిపోయిన తెలుగు తమ్ముళ్ళు, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియోజకవర్గ ఇన్ చార్జి ఒంటెద్దు పోకడలకు విసిగిపోయి తమ గోడు విన్నవించుకునేందుకు టిడిపి కేంద్ర కార్యలయంలోని పెద్దల వద్దకు యర్రగొండపాలెం పంచాయతీని తీసుకువెళ్ళారు. శనివారం పెద్దదోర్నాల మండలంలోని టిడిపి శ్రేణులు నియోజకవర్గంలో టిడిపి నియోకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వార్ధ రాజకీయాల కోసం పార్టి జెండా మోసి ,పార్టి అధికారంలోకి రావడం కోసం కష్టపడిన కార్యకర్తలకు చేస్తున్న అన్యాయంపై పార్టి పెద్దలకు ఫిర్యాధు చేసేందుకు వెళ్ళడం చర్చాంశనీయంగా మారింది. డాక్టర్ మన్నే లేకుంటే పార్టి మనుగడ ఎలా....?తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపికి చిరునామగా మారిన ప్రముఖ వైధ్యులు మన్నే రవీంద్ర లేని తెలుగుదేశం పార్టిని నియోజక వర్గ ప్రజలు ఊహించలేని పరిస్దితి ప్రస్తుతం నెలకొంది. కీర్తీ శేషులు వేగినాటి కోటయ్య ఆశయ స్ఫూర్తితో రాజకీయాలలోకి వచ్చిన మన్నే రవీంద్ర వైధ్య వృత్తిలో కోనసాగుతునే తెలుగుదేశం పార్టి అభ్యున్నతికి కృషి చేసిన విషయం అందరికి తెలిసిందే. నియోజకవర్గం లోనే కాకుండా పక్క నియోజకవర్గాలు మార్కాపురం,దర్శి లలో ఆయన టిడిపి కోసం పని చేసిన విషయం అందరికి తెలిసిందే.

### మా డాక్టర్ ను ఎందుకు దూరం పెట్టారు..?

యర్రగొండపాలెం నియోజక వర్గంగా రూపాంతరం చెందినప్పటి నుండి నిత్యం వైధ్య వృత్తిలో బిజిగా ఉన్నా తెలుగుదేశం పార్టియే ప్రాణంగా జీవించే మన్నే, పార్టికోసం చేసిన కృషి తెలంగాణ,ఆంద్రా రాష్ట్రాలలో సుపరిచితమే. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజక వర్గంలో జరిగే ఏ కార్యక్రమానికి కూడా ప్రముఖ వైధ్యులు మన్నేరవీంద్రను దూరంగా పెట్టడంలో ఆంతర్యం ఎమిటో అర్ధం కాని విషయం.గత వైసిపి ప్రభుత్వంలో సైతం రెండు పర్యాయాలు మేజర్ పంచాయితిలో తెలుగుదేశం జెండా ఎగరడంలో వైధ్యులు మన్నే కీలకపాత్ర పోషించడం అందరికి తెలిసిందే. త్వరలో జరగబోయే స్ధానిక సంస్ధ ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఆయా గ్రామాలలో ఎగరాలంటే ప్రజల నాడి తెలిసిన వైధ్యులు మన్నే కృషి తప్పనిసరి.

## ఏం సాధించారని మీకు శాలువా కప్పాలి జగన్ సార్..!

**మొదటి పేజి తరువాయి**

కప్పాలని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ వ్యవస్థను నాశనం చేసినందుకు మీకు శాలువా కప్పాలా? అని అన్నారు. తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచినందుకు శాలువా కప్పాలా? అని ప్రశ్నించారు. వ్యవస్థలను నాశనం చేసినందుకు శాలువా కప్పాలా? అని ఎద్దేవా చేశారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి సామ్రాట్ అని సన్మానం చేయాలా? అని ప్రశ్నించారు. విద్యుత్ వ్యవస్థపై రూ. లక్ష కోట్లు అప్పు చేశారని గొట్టిపాటి మండిపడ్డారు. జగన్ అవినీతి గతంలో రాష్ట్రం దాటితే... ఇప్పుడు ఏకంగా దేశందాటిందని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కిపోయిందని దుయ్యబట్టారు.

## దేశంలో అత్యధిక ఫింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ

**మొదటి పేజి తరువాయి**

నెన్నూరుపాడు గ్రామంలో 241 మందికి 10.20 లక్షలు రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన వారందరికీ త్వరలో ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నూతన పింఛన్లు జనవరి నుంచి మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పింఛన్లు తొలగించామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అర్హులైన వారందరికీ ఫించన్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత ఐదు ఏళ్ళ పాలనలో అన్ని కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని, కార్పొరేషన్ల ద్వారా త్వరలో అర్హులందరికీ స్వయం ఉపాధికి రుణాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నాం. పేదలకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం, ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎం ఆర్.ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. నెన్నూరుపాడు గ్రామంలో 2014 - 19 లోనే సిసి రోడ్లు, లైట్లు వేయించాం, గ్రావాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మర్రిచెట్లపాలెం, ఉప్పల పాలెం కలుపుతూ రోడ్లు వేయించాను. అన్నీ మన హయాంలో వేసినవే. కొండేపి నియోజకవర్గానికి సాగర్ నీరందిస్తామని, వచ్చే వేసవిలో పనులు ప్రారంభిస్తామని మంత్రి బాల వీరాంజనేయస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి . లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి. అర్జున్ నాయక్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాక్ వెల్ స్కూల్ లో వార్షిక ఆర్ట్ ఎక్స్ పో



### - ప్రారంభించిన సీఐ సుబ్బారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): స్థానిక రాక్ వెల్ స్కూల్ లో శనివారం ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ అధ్యక్షతన 2024 సంవత్సరానికి సంబంధించి వార్షిక ఆర్ట్ ఎక్స్ పో, మాసిక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ పి సుబ్బారావు, గౌరవ అతిథిగా మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కళాత్మకతను ప్రదర్శించే ఆర్ట్ ఎక్స్పో నిర్వహించి అందులో వివిధ కళలు, చిత్రాలు, శిల్పాలు, చేతి పనులు ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూపించేందుకు ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచిందని ఈ ఆర్ట్ ఎక్స్పోను చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందించారని వారి పిల్లల కళాత్మక ప్రతిభను చూసి ఎంతో గర్వపడడంతో పాటు ఈ ప్రయత్నానికి మద్దతును ఇచ్చారని ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ తెలిపారు. అనంతరం స్కూల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మాసిక సన్మాన కార్యక్రమంలో స్కూల్లో వివిధ రంగాలలో నైపుణ్యాన్ని కనబరిచిన విద్యార్థులను సన్మానించి వారు తమ సహజ నైపుణ్యాలతో పాఠశాలకు గౌరవం తెచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ టీచర్ కిషోర్ ను ముఖ్య అతిథి డైరెక్టర్, ప్రిన్సిపల్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన విద్యార్థుల కళాత్మక అభివృద్ధికి చేసిన మార్గదర్శకతను కొనియాడారు. విద్యార్థులకు వారి పట్ల ప్రేమాభివృద్ధి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపే ఈ కార్యక్రమం స్కూల్ కమ్యూనిటీకి మరింత ఉత్తేజాన్ని అందించడంతో పాటు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారి కుటుంబ సభ్యులకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని ప్రిన్సిపల్ తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ నాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావటం తో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ముందు రోజునే పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని 33 వ వార్డు లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ల ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి వార్డులో ఉన్న అవ్వ తాతలకు, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒక్క అవ్వ తాత రుణపడి ఉంటారని, అవ్వతాతల ను కంటికి రెప్పలా కాపాడు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వార్డులో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు సి యం చంద్రబాబు



- డా. కందుల గౌతమ్ నాగిరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అమరావతి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో డా.కందుల గౌతమ్ నాగిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులను,ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను కూడా గౌతమ్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి కార్యదక్షత , సమయస్ఫూర్తి , పట్టుదల నేటి యువతరం అలవర్చుకోవాలని ,అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు అని గౌతమ్ రెడ్డి అన్నారు ఏ పి లో ఏ అంటే అమరావతి అని , పి అంటే పోలవరం అని చంద్రబాబు నిరంతరం రాజధాని నిర్మాణం కోసం దేశ విదేశీ ప్రతినిధులతో చర్చిస్తూ , ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ , ఒకపక్క సంక్షేమ రంగంలో సమతుల్యత పాటిస్తూ , ఇరిగేషన్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ , పరిశ్రమలు , విద్య , వైద్య పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు దార్శనికత మన కొత్త రాష్ట్రానికి ఎంతో అవసరమని గౌతమ్ రెడ్డి తెలియజేసారు.

## అక్రమ కేసులు బనాయించడమే కూటమి ప్రభుత్వ పని- ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 30): వైఎస్ఆర్సిపి సానుభూతిపరులు కార్యకర్తలపై నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తు చరిత్రలో నిలిచిందన్నారు. పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ పై అక్రమ కేసు బనాయించడంతో శనివారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. వైసీపీ నాయకుడు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి కి సంబందించి గత ప్రభుత్వంలో ఎస్పీఎం ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్ కేటాయించారన్నారు .ఇంకా రెండు సంవత్సరాలు అగ్రిమెంట్ ఉండగా రాజీనామా చేసి కూటమి ప్రభుత్వ నాయకులకు ఇవ్వాలని బెదిరించారని రాజీనామా చేయక పోవడంతో టీడీపీ నాయకులు వైసీపీ నాయకుడి పై కక్ష కట్టి టీడీపీ నాయకులు ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనంతరం కేసు విషయమై ఎస్సై తో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎలాంటి సిద్ధాంతం తో పనిచేస్తుందో జనం చూస్తున్నారని అన్నారు. పుల్లలచెరువు లో విద్యుత్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఒక షిఫ్ట్ ఆపరేటర్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి అక్రమంగా ఆ పోస్టును 15 లక్షలకు అమ్ముకున్నారని అన్నారు..ప్రజలను ఇలాంటి కుట్ర రాజకీయాలతో మోసం చేస్తున్నారన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేక శక్తులు తయారయ్యాయని,రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ..ప్రజలయొక్క ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో శాంతిభద్రతలు విఘాతం కలగటం అనేది అందరూ ఖండించాలని కోరారు. ఇదే విధమైన అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేస్తే ప్రజా ఉద్యమాలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు మూర్తి రెడ్డి , ఓబుల్ రెడ్డి, దొంతా కిరణ్ గౌడ్ , శేషు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గౌరమ్మ నిమజ్జనానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 30): నేడు నిర్వహించనున్న గంగమ్మ, గౌరమ్మ నిమజ్జన కార్యక్రమానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా భక్తుల చేత ప్రతిరోజు గంగమ్మ గౌరమ్మలకు పూజలు జరిగాయి. పొలి పాడ్యమి సందర్భంగా ఉదయం 10 గంటలకు వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి కుమ్మరాంకట్ట వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడి నుండి భీమలింగేశ్వర స్వామి దేవస్థానము సమీపంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసి ,తదుపరి భీమలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందు మధ్యాహ్నం 12 గంటలకు కార్తిక వన భోజనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవ బంధు మిత్రులందరూ కుటుంబ సమేతంగా ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చల్లా బాల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, ఓబిలిబోయిన వెంకటయ్య, దారం గురువయ్య, చల్లా రమేష్, బాల గురువయ్య, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## అలుపెరగని ఛాయాచిత్ర యోధునికి ఘన నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): జిల్లాలో 40 సంవత్సరముల క్రితం మొట్టమొదటి సారిగా కలర్ ల్యాబ్ ను పరిచయం చేసిన అలుపెరగని ఛాయాచిత్ర యోధుడు వెంకటరమణా స్టూడియో అధినేత గ్రంథే కోటేశ్వరరావు మృతి ఫోటోగ్రాఫర్లకు తీరని లోటు అని మార్కాపురం సీనియర్ ఫోటోగ్రాఫర్లు దొంత వెంకటేశ్వర్లు గౌడ్, పల్లా ఓబయ్య నాయుడు అన్నారు. ఈనెల 14వ తేదీన అనారోగ్యంతో కోటేశ్వరరావు  మృతి చెందారు. ఈ సందర్భంగా వెంకటరమణ స్టూడియో వద్ద ఆయన సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ రంగంలో విశిష్ట సేవలు అందించి ఎంతోమందిని తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేసిన మహనీయుడికి మార్కాపురం పట్టణ ఫోటోగ్రాఫర్ వీడియోగ్రాఫర్స్ ఘన నివాళులర్పించారు. అనంతరం 300 మందికి బీదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ దారివేముల బాబీ, రమేష్, నాగరాజు, వెంకటేశ్వర్లు, మల్లి, జిలాని, శ్రీనివాసులు, కాసిం, శివ, దాసు, శివమణి, శివారెడ్డి, బద్రి తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఫించన్ లు పంపిణీ చేసిన ఎంపీడీవో



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30) : మండలం లోని రాయవరం గ్రామంలోశనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి భోగాని శ్రీనివాసరావు, పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. వీరితో పాటుగా రాయవరం పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డిసెంబర్ 1 వ తేదీ ఆదివారం కావడంతో, ఫించన్ దారులకు ఇబ్బంది లేకుండా ముందు రోజే శనివారం ఫించన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ప్రజలకు ప్రియమైన నేస్తం పోస్టల్ వ్యవస్థ - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 30): ఎన్నో బంధాలు ఎన్నో అనుభూతులు తీరని వ్యధతో  బాధపడుతున్న వారికి  చివరకు సరిహద్దులలో సైనికులకు సైతం మేమున్నామంటూ పోస్టల్ వ్యవస్థ రూపొందించడం జరిగిందని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో 55 లక్షలతో నూతన తపాలా కార్యాలయం నిర్మాణం చేశారు.నూతన భవన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం ప్రజల యోగక్షేమాలు తెలిసేది కాదన్నారు పోస్టల్ వ్యవస్థ రూపాంతరం చెందిన తర్వాత  జాబుల ద్వారా వారి యొక్క క్షేమాలు తెలిసేవి అన్నారు. మన అనుబంధం చాలా గొప్పదని ప్రస్తుతం మెయిల్స్, కొరియర్స్ తాత్కాలికంగా ఉన్న గతంలో మాత్రం పోస్టల్ వ్యవస్థ ద్వారా మన అనుభూతి వర్ణించలేనిది అన్నారు. కాలానుగుణంగా పోస్టల్ వ్యవస్థలో సైతం అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. పోస్టల్ వ్యవస్థలో నూతన సంస్కరణల వలన ఆర్థికంగా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందాయి అన్నారు. భారతీయ పోస్టల్ వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దదని మన ప్రాంతంలో నూతన బ్రాంచ్ ఏర్పాటు అభినందనీయమని  ఆయన తెలిపారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులలో అధిక వడ్డీ  ఇస్తామంటూ ఆశ చూపుతారని అనేక మోసాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. పోస్టల్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి అనుగుణంగా ఉంటుందని మోసానికి అవకాశం లేదన్నారు. పోస్ట్ ఆఫీస్ లో పెట్టుబడుల వలన ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది ఆయనను అభినందించారు కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, ఎంపిపి దొంత కిరణ్ గౌడ్, సర్పంచి రామావత్ అరుణబాయి, డివిజన్ పోస్టల్ అధికారులు ఎండి జాఫర్,  జి వి శ్రీనివాసరావు తోపాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన అవసరం - ఎస్ఐ రాజమోహన్

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): విద్యార్థులు చదువులో ముందుకు సాగాలంటే కొన్ని అనుచితమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పట్టణ టు టౌన్ ఎస్ఐ  డాక్టర్ రాజమోహన్ తెలిపారు. శనివారం స్థానిక శ్రీ గౌతమీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. నేటి సమాజంలో సైబర్ నేరాలు  ఎలా పెరిగిపోతున్నాయి, వాటిని ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. మత్తును కలిగే పదార్థాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులకు చేరువగా ఉంటూ, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దారుణాలను, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను విద్యార్థులకు తెలుపుతూ వారి చదువు వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించారు. అలాగే నేటి సమాజంలో విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తద్వారా ప్రమాదాలకు గురికావడం వంటివి జరుగుతున్న తరుణంలో విద్యార్థులు తప్పక లైసెన్స్, తలకు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం ద్వారా వచ్చే మృత్యువును జయించవచ్చు అని తెలిపారు. ఎవరైనా విద్యార్థులు లైసెన్స్ హెల్మెట్ లేకుండా వాహనం నడిపి పోలీసులకు దొరికినట్లైతే చట్టపరమైన శిక్ష విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి విషయానికి సంబంధించి తగు ఉదాహరణలతో విద్యార్థులలో మార్పు వచ్చేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కనుమర్ల శ్రీరామ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి సత్యనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ లో తగ్గనున్న మద్యం ధరలు

(అగ్ని ప్రతినిధి, అమరావతి)రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీ లతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉందేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్ల ను విక్రయించుకోవడానికి అనుమతిస్తున్నారు.

## వీటి ధరలు తగ్గాయి...

ధరలు తగ్గిన బ్రాండ్ల లో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగె సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300 కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ. 440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది.



## అన్ని బ్రాండ్ల పై కొత్త ధరలు

మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి.కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి.మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యంధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.






## బిసి బాలికల హాస్టల్ సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి ఏ .ఓంకార్



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 30): గిద్దలూరు లోని ప్రభుత్వ బి.సి.బాలికల హాస్టల్ ను జూనియర్ సివిల్ జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు .హాస్టల్లో పగలు వాచ్ ఉమెన్ లేకపోవడం పట్ల, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట వ్యక్తులు హాస్టల్ లోకి చొరబడితే పరిస్థితి ఏమిటని తర్వాత వచ్చిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను జడ్జి ప్రశ్నించారు. ఆడపిల్లల హాస్టల్ చాలా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. డ్యూటీ సమయంలో వ్యక్తిగత పనుల మీద బయటకు వెళ్ళకూడదని అన్నారు. శ్రద్ధగా డ్యూటీలను చేసుకోవాలన్నారు. తనిఖీ సమయంలో హాస్టల్లో సుమారు 70 మంది విద్యార్థులు ఉన్నారు. తర్వాత పిల్లలతో మాట్లాడిన న్యాయమూర్తి వారు భవిష్యత్తులో ఏమి కావాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. గవర్నమెంట్ అందిస్తున్న సహాయ సహకారములు, వసతులను సక్రమంగా వినియోగించుకొని మంచి భవిష్యత్తును ఏర్పరచు కోవాలని, అందుకు తగిన శ్రద్ధను చదువుపై చూపించాలని గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారికి దిశా నిర్దేశం చేశారు. న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. వారికి అందుతున్న ఆహారము, వసతి సౌకర్యములను అడిగి తెలుసుకున్న న్యాయమూర్తి డ్రైనేజీ వాటర్ సరిగా లేకపోవడం,వాన నీరు హాస్టల్లోకి వస్తున్నదని జడ్జి గ్రహించారు.ప్రహరి గోడ చాలా వరకు దెబ్బ తిన్నదని, ప్రహరి గోడ పై పెట్టిన ఇనుప ఫెన్సింగ్ పాడై పోయిందని ప్రత్యక్షంగా చూశారు. గతంలో హాస్టల్ విజిట్ కు వచ్చినప్పుడు చూసిన, రోడ్డు మీదకు వంగి పోయిన రెండు కొబ్బరి చెట్లను విద్యుత్ అధికారులు, మునిసిపల్ అధికారులు పరస్పర సహకారంతో తొలగించడం పట్ల న్యాయమూర్తి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్‌వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



### - జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 30): స్థానిక శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంబరాల్లో 8, 9, 10 తరగతుల నుంచి మొదటి స్థానం సాధించిన కే.లహరి, వై.వైష్ణవి, డి.నాగశ్రీ లకు బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనబరిచి, భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. సాయి చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదం చేస్తాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టులలోని తమ సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవా లన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మూఢ నమ్మకాలను పారద్రోలాలన్నారు. ఈ సందర్భంగా మ్యాజిక్ ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కృష్ణ, శంకర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక యూత్ కన్వీనర్ ఏనుగుల శివ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ జైలు తనిఖీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 30): గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ గిద్దలూరు లోని సబ్ జైల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉచిత న్యాయసహాయం పొందటానికి గల అర్హతలను విచారణలో ఉన్న ఖైదీలకు వివరించారు. ప్రైవేటుగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందిస్తామన్నారు.లాయర్ ను పెట్టుకుని త్వరతగతిన తమ కేసులను విచారించు కోవలసిందిగా విచారణ ఖైదీలకు తెలియజేశారు. బెయిల్ కోసం అర్జీలను పెట్టుకోవచ్చని, సంబంధిత కోర్టు వారికి తెలియజేయాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయము, బెయిల్స్,మంచి ప్రవర్తన గురించి వివరించారు. నేరాలు చేసే వారికి సహాయముగా మీరు వెళ్లి కేసులలో చిక్కుకోవద్దని హితవు పలికారు. సబ్ జైల్ ఆవరణను, స్టోర్ రూమును పరిశీలించారు. సప్లై చేసిన సరుకులు పాడవకుండా ఉండాలని జైల్ సిబ్బంది కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ యూ. లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, సబ్ జైల్ సిబ్బంది ఉన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలపై జనసేన తో కలిసి దామచర్ల సమీక్ష



అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 30): ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం నందు సాగు నీటి సంఘాల ఎన్నికలు, నోటిఫికేషన్, నిర్వహణపై జనసేన నాయకులతో కలిసి ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జనార్దన్ రావు మాట్లాడుతూ గత అయిదేళ్ళ పాలనలో సాగు నీటి వ్యవస్దలకు సరైన కేటాయింపులు లేక నిర్వీర్యమైన సాగునీటి సరఫరా,మురుగునీటి పారుదల వ్యవస్దలు నిర్వీర్యం అయ్యాయి అన్నారు. సాగు నీటి సంఘాల రద్దు అంటే రైతులు లేని వ్యవసాయం లాంటిదేనన్నారు.సాగు నీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు సాగు నీటి సంఘాలకు ఎన్నికలు జరుపుతున్నామన్నారు, కావున అందరూ కష్టపడి అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు గెలవాలి నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమం జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్,మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## సబార్డినేట్ రత్నమయ్య ను సన్మానించిన వీఆర్ఏలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 30): మండల రెవెన్యూ కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ రత్నమయ్య ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన సత్కార కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రత్నమయ్య ని ఉద్దేశించి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో వీఆర్ఏ గా 15 సంవత్సరాలు పనిచేసే పదోన్నతి పైన ఆఫీస్ సభార్డినేట్ పదోన్నతి పొంది 12 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ చేసిన రత్నమయ్య కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటినుంచి ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, తాలూకా సెక్రెటరీ శంకు అల్లూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గపోగు విక్టర్, హిమాంబి కాజా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్




(అగ్ని ప్రతినిధి,అమరావతి)భూ కబ్జాదారులకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కబ్జాలకు సహకరించే రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు హెచ్చరిక చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని వారికి సీఎం స్పష్టం చేశారు. వినతులుపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇక పై ఉంటే సహించేది లేదని అధికారులను సీఎం చంద్రబాబు హెచ్చరించారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)